# ఆత్మీయులు

ప్రేమకు హృదయం స్పందించడమే తెలుసు. కాని, ప్రేమ అంటే ఏమిటో తెలియదు. చిన్నతనము, పరిపక్వంకాని మనసు దానికి ప్రతిబంధకాలు. అన్నిటినీ మించి అర్థంలేని మతభేదం మనిషికి మనిషికి మధ్య పెట్టనిగోడ అయి నిలిచింది. మనిషి ఏమైనా ప్రేమ నశ్వరం.

---

"ఆడపిల్ల — తల్లి — పిల్ల — కులాసా— నశేశం."

టెలిగ్రామ్ అందుకోగానే ఎగిరి గంతులు వెయ్యాలనిపించింది నాకు. కాని ఆఫీసు అయిపోయింది; లేకపోతే అంతపనీ చేద్దును. ఎవరికి అంత సంతోషంగా ఉండదు—తండ్రి అయినప్పుడు? నా రాధ నాకు తొలిబిడ్డను అందించింది. నేనే గెలిచాను. లేకపోతే "మీలాంటి మొగపిల్లవాడే కావా"లంటుందా!

సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత ఉత్తరం వ్రాశాను రాధకు.

"నా ప్రియ రాధకు,

కులాసాగా ఉందనుకుంటున్నాను. పాపాయి బాగా ఏడిపిస్తూందా? రెక్కలు కట్టుకొని రావాలని ఉంది. కాని వెంబడే సెలవు దొరకలేదు. ఇంకొక వారం రోజుల్లో వస్తున్నాను. కోపం తెచ్చుకోవుకదూ! అక్కయ్యకూ, బావకూ నా నమ

అత్తలూరి గంగాధరరావు



స్కారములు. ప్రతిభను అడిగానని చెపుతావు కదూ?

ముద్దులతో (వీకొకదానికేకాదు
పాపాయికి కూడా)
ఇట్లు నీ
విజయ."

అనుకున్నట్లుకాక ఇంకా రెండు రోజులు ఆలస్యమయింది వెళ్లడానికి. వాకిట్లోనే ఎదు రయ్యారు మా బావగారు వకేటశంగారు.

"ఏమోయ్, ఇప్పుడేనా రావడం? ఏయ్ మీ తమ్ముడు వచ్చాడు!" అన్నా రాయన మా అక్కయ్య వనజను పిలుస్తూ.

అది వంటఇంట్లోనుంచి గబగబా పరుగెత్తు

# ఆలియా

కొచ్చింది—కొంప మునిగినట్లు. ఎప్పుడూ అంతే మా అక్కయ్య హడావడి.

"ఏరా, ఇప్పుడేనా రావడం? ప్రతిభా, బావకు నీళ్ల తెచ్చి ఇవ్వవే" అంది మళ్లీ తనపనిలో మునిగిపోతూ.

నేనే దొడ్లోకి వెళ్లాను. "ప్రతిభా, మీ అక్కయ్య ఎక్కడా కనపడదేమే" అన్నాను.

"ఓశ్, ఏం సంబరం బావగారికి! చూడొచ్చు లెండి. గదిలో పాపాయికి పాలిస్తూందికామాలు" అంది మా పిప్పళ్లబస్తా. పాపం చిన్నప్పుడు

అలాగే ఉండేది. దిష్టితగిలి చిక్కిపోయింది ఇప్పుడు. కాని ఆపేరుమాత్రం పోలేదు.

కాళ్లు కడుక్కొని గదిలోకి పరుగెత్తాను. వాకిట్లోనే తక్కున నిలబడిపొయ్యాను. రాధ ఇటువైపే తిరిగి ఉంది. పొత్తిళ్లలో పాపాయి పచ్చగా మెరిసిపోతూంది. హాయిగా పాలు తాగుతూంది. నా రాధముఖం మాతృత్వంతో వెల్లివిరుస్తూంది. నన్ను చూడగానే గబుక్కున పమిట సర్దింది రాధ.

"ఆ! ఏం సిగ్గు దేవిగారికి! నా దగ్గరే?"

"లేకపోతే ఏమిటండి అలా చూడటం? దిష్టి తగలదూ?" అంది రాధ నవ్వుతూ.

వెళ్లి మంచంమీద కూర్చుని "ఏదీ పాపాయి? చూపెట్టవన్నా చూపెట్టవేం" అన్నాను.

"అబ్బ ఏంతొందరండి? ఇదో, పాపా, చూడమ్మా మీనాన్న వచ్చారు" అని నెమ్మదిగా నా చేతుల్లో పెట్టి—"ఏమండీ రాత్రి పాలు మర్చిపోకుండా తాగుతున్నారా? లక్ష్మివచ్చి సరిగ్గా పనిచేస్తూందా? ఆ హోటలు భోజనం తిని ఎలా తయారయ్యారో? అన్నట్టు మర్చి పొయ్యాను. మన దొడ్లో గులాబీపూలు పూస్తూందా" అన్నది.

**"అబ్బబ్బ. అవు రాధా వీసాద. పాప అచ్చు నీ పోలికే చూడు. ఆ కళ్లు ఎలా మెరిసి పోతున్నాయో?"**

**"పరలెండి. ఇంతకూ పాపాయి పేరేమిటి పెడదాము" అంది రాధ తిరిగి తన చేతిలోకి పాపను తీసుకుంటూ.**

"నీవేమీ కోపం తెచ్చుకోనంటే చెపుతాను రాధా" అన్నాను.

"కోపమా? మీరు బలేవారండి. పాపాయి పేరు చెపితే కోపమెందుకు" అంది రాధ ఆశ్చర్యంగా.

"అయితే చెప్పమంటావా?"

"చెప్పవయ్యా బావా, త్వరగా" అంది ప్రతిభ గదిలోకి వస్తూ.

"ఆలియా" అన్నాను నేను.

ఇద్దరూ తెల్లమొహాలు వేశారు. కాసేపటికి ప్రతిభ తెప్పరిల్లుకొని "ఏమిటే, ఆలియా? అదేంపేరు? ఇంకా నయం ఆసియా అన్నావు కాదు. ముస్లిములపేరూ మవ్వూనూ" అంది వేళాకోళంగా.

నాకు కష్టమనిపించింది.

"చూడు, రాధా, నీకు చాలాకాలంగా చెపుదా మనుకుంటూ వెనక్కు వేసుకొచ్చాను. ఇప్పుడు చెప్పక తప్పదు. నన్ను క్షమించు రాధా. చివరకు నీవే నన్ను అర్థం చేసుకొంటావు."

* * * *

నేను అప్పుడు ఇంటరు పరీక్షలు అయి పొయ్యాక మొదకు వెళ్లాను రాధా. మా ఇంటికి ఎదురుగా ఒక ముసల్మానుల ఇల్లు ఉండేది అప్పుడు. వాళ్ల ఇంట్లో ముగ్గురు ఆడ పిల్లలు ఉండేవారు. ఆసియా, ఆలియా, అతియా


## రాంతీర్థ బ్రాహ్మీ నూనె

(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు



చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్రవట్టించును.

రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రు. 4/50, చిన్నసీసా: 2/25.

యోగాసన చార్టు: సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి. పోస్టేజితో ధర రు. 3/—లు మాత్రమే.

## శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి—14.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన పంప బడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయ బడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW.13) Jullundur City.**

అని. అలియా, మన సరళ క్లాసుమేటు. ఎప్పుడూ సరళతో ఆడుకోడానికి వచ్చేవారు. వాళ్ళు కూడా సరళతో పాటు నన్ను 'అన్నయ్యా' అని పిలుస్తూ ఉండేవారు. అలియా నా దగ్గ రకు వచ్చేది. కాని, అతియామటుకు ఎంత పిలిచినా దగ్గరకు వచ్చేదికాదు. దూరదూరం గానే ఉంటూ ఎంతో సరదాగా మాట్లాడేది. కాని నన్ను చూస్తే ఎంతో సిగ్గుపడేది. మళ్ళీ కాలేజీ తెరిచేరోజులు దగ్గరకొచ్చాయి. మర్నాడే నేను ప్రయాణం కావాలి. ఆ రోజున సరళ, అతియా ఎక్కడకో వెళ్లారు. అలియా ఒక్కతే వచ్చింది మా ఇంటికి.

ఇంతలోకి పోస్టుమన్ వచ్చి ఉత్తరం ఇచ్చాడు.

అలియా అందుకుని—"అన్నయ్యా ఉత్తరం మీకే" అంటూ నా చేతికిచ్చి నా ప్రక్కనే కూర్చుంది. "ఎవరన్నయ్యా ఆ ఉత్తరం వ్రాశారు" అంది. అదే ప్రథమం అలియా నా దగ్గరగా వచ్చి కూర్చోవడం. అది నువ్వు వ్రాసిందే రాధా—ఫోర్తుఫారం ఫస్టుగా పాసయ్యావని.

"మీ అక్కయ్య కూతురు" అంటూ దగ్గరకు తీసుకున్నాను అలియాను. ఏమిటో ఆ రోజు మారుచెప్పకుండా వచ్చింది. నా ఒడిలో పడుకోపెట్టుకున్నాను. నవ్వకు రాధా. అలియా చిన్నపిల్లకాదు, నిజమే. అప్పుడు పన్నెండు ఏళ్లు ఉంటాయి. అలియాచే అంత ఆకర్షింప బడటానికి ఒకటే కారణం రాధా. అది అలియా నవ్వు. కిలకిలా నవ్వుతుంది. ఆ నవ్వులో ప్రపం చాన్నే మరిచిపోవచ్చు. కథలలో చదవడం తప్ప ఎన్నడూ వినలేదు నేను.


అలియా నెమ్మదిగా అలాగే పడుకొని నా అరచేతిలో ఏమిటో వ్రాస్తూంది. నేను నీ ఉత్తరం చదువుతున్నాను. ఆ వేళ్ల కదలిక "అన్నయ్యా" అని నాకు చెపుతూనే ఉంది. కాని ఇంతలోకి నా చెయ్యి ఎందుకో చల్లగా ఉన్నట్లు అనిపించింది. తీరా చూద్దునుకదా అది కన్నీరు.

"అలియా, ఏడుస్తున్నావా? ఎందుకు? లేక పోతే కంట్లో ఏమన్నా పడ్డదా?"

"నహీ, అన్నయ్యా. ఓ ఖుషీ కా ఆంసూ హై" అంటూ సిగ్గుతో చెపుతూ పరుగెత్తు కొని వెళ్లిపోయింది.

"ఖుషీ కా హై" ఎందుకు? ఏమిటో నాకేమీ అర్థంకాలేదు.

మర్నాడు మళ్ళీ హైదరాబాదు వచ్చేశాను. ఇంటరులో బాగా మార్కులు రాలేదుగా? అందు కని అన్నయ్య బి. ఎస్‌సి. లో చేర్పించాడు. అప్పటికే మన ప్రేమచిగురించి పుష్పించింది రాధా. థర్డ్ ఇయర్ అయిపొయ్యాక మళ్ళీ వెళ్లాను మెదక్‌కు. నిన్ను కూడా రమ్మంటే మీ నాన్నగారు "ఎందుకు లేవోయ్? మొన్న డిసెంబర్ సెలవులకు వెళ్లి వచ్చారుగా" అన్నారు. నువ్వు వచ్చినా బాగుండేది. కాని విధి బలీయం రాధా. అలియా కొత్తగా ఉంది ఆ ఏడు. రజస్వల అయి నాలుగు నెలలు అయిందిట. సరళ చెప్పగా విన్నాను.



ఆగ్రాలోని చరిత్రాత్మకమైన కోట

ఫోటో—సి. డి. కె. మూర్తి (మద్రాసు-11)

వాళ్లకు ఘోషా పద్ధతి లేదు. అందుకని మామూలుగా మా ఇంటికి వస్తూనే ఉంది. అలియాలో చెప్పరాని మార్పు ఏదో వచ్చింది. నన్ను చూడగానే ఆ వీలికళ్ళు తళతళ మెరిసి పొయ్యేవి. ఆ చెక్కిళ్లలో గులాబీలు తొంగి చూసేవి. ఆ పెదవులలో ఎక్కడలేని అరుణ కాంతి తొణికిసలాడేది. ఎందుకో తెగ సిగ్గు పడేది. మొదట ఎందుకో నాకు అర్థంకాలేదు. కాని నీవు తలపుకు వచ్చావు రాధా. కొత్తగా ఓణీ వేసుకున్న తర్వాత నీవు అలాగే ఉండేదానివి నా ముందు. అప్పుడు అనుమానించాను అలియా నన్ను ప్రేమిస్తూందా అని. కాని "అన్నయ్యా" అని పిలుస్తుంది కదా అని సరిపెట్టుకోలేక పొయ్యాను. అది ముసల్మానుల అన్నయ్యే అయింది. ఒక్కొక్కప్పుడు నేను, సరళ, అలియా, అతియా పసుపేరు వైపు వెళ్లే వాళ్లం కూడా.

ఆ రోజు సరళ ఒంట్లో బాగుండలేదు. అలియా, అతియా మా ఇంటికివచ్చారు. "అన్నయ్యా! పసుపేరువైపు వెళ్లుదామా" అంది అలియా.

"మీరూ, అలియా వెళ్లండి. నేనూ అతియా పేక ఆడుకుంటాము" అంది సరళ. అతియా సరళకు తోడుగా ఉంది.

అలియా ఆ రోజు చాలా హుషారుగా ఉంది. నాతోపాటే నడుస్తూ, పరుగెడుతూ, గెంతుతూ, కేరింతలు కొడుతూ వచ్చింది పసుపేరుదాకా. అలియాకు కుంకుమ పూలు అంటే చాలా ఇష్టము. ఏటి అవతల తెగపూస్తాయి అవి. "అన్నయ్యా, అవతలికి వెళ్లి పూలుకోసుకుందాము' అంది. సరేనన్నాను.

బ్రిడ్జిమీదుగా వెడితే చాలాదూరం నడవాలి. అందుకని నీళ్లలోనుంచే వెళ్లటానికి నిశ్చయించు కున్నాము. ఎండాకాలం కాబట్టి మోకాళ్లదాకా వస్తాయి నీళ్లు. నెమ్మదిగా నడుస్తున్నాము. నేను పాంటు తడిస్తే ఫరవాలేదని నిర్లక్ష్యంగా నడుస్తున్నాను. కాని అలియా పైజమా అలా పైకి పట్టుకొని నావెంట రాసాగింది. పాపం తన తొడలదాకా వచ్చాయి. పైజమా అలా పైకి పట్టుకొని ఇక నడవడానికి సిగ్గుపడి "నేను రాను" అంది.

నేను అమాంతం అలియాను రెండు చేతుల లోకి మేకపిల్లలాగా తీసుకొని "ఇప్పుడు వెనక్కు ఎవరు వస్తారు" అన్నాను.

అలియా మొదట భయపడ్డది. తర్వాత ఆ కళ్లలో వీలాలు మెరిశాయి. ఆ చెక్కిళ్లలో గులాబీలు పూశాయి. ఆ పెదవుల్లో కెంపులు తారట్లాడాయి. ఆ పలువరసలో మల్లెలు తొంగి చూశాయి. నాలో ఏదో చెప్పలేని ఉన్మాదం ఆవ రించింది. అంతే, గట్టిగా అలియా పెదవులను నా పెదవులతో అదిమేశాను. మొదట ఆ పెదవులు నాకు జవాబు చెప్పలేదు. కానీ రెండు మూడు క్షణాలలో ఆ పెదవుల్లో వేడి నాకు స్ఫురించింది. అలా మా నాలుగు పెదవులు ఎంత సేపు పెనుగులాడాయో మాకే తెలీదు.

అలియా అమాంతం నా చేతులలోంచి దూకి దూరంగా ఇసుకలోకి వెళ్లి కూర్చుంది. అప్పుడు తెలిసింది నాకు, నేను ఎంతపని చేశానో. నా మెదడులో నువ్వు మెదిలావు రాధా. "నన్ను అన్యాయం చేస్తావా మామయ్యా" అని దీనంగా చూశాయి నీ కళ్లు. అంతే, నాకు పిచ్చెత్తినట్లయింది.

అలియా పూలు కోసుకుంటూంది. కొంటెగా ఆ కళ్లు ఇంకా నావైపు చూస్తూనే ఉన్నాయి. కాని, అవి నాకు శూలాలలాగా ఉన్నాయి.

నా కళ్లలో నీళ్లు తిరిగాయి. అలియా చూసింది.


"అన్నయ్యా, ఏడుస్తున్నావా, లేక కంట్లో ఏమన్నా పడ్డదా" అని పరుగెడుతూ వచ్చింది.

"అలియా, నీకు రాధ తెలుసుగా" అన్నాను.

"ఆ! మీ అక్కయ్య కూతురు. ఏం? ఎందుకు" అంది.

"రాధకు, నాకు పెళ్లి" అన్నాను. ఇంకేం చెప్పగలను?

ఆ పరిస్థితులలో అలియాను వర్ణించడం



నన్ జన్ గూడ్ కోవెల

ఫోటో—పి. ఎస్. కె. తులసీరావు (అరకులోయ)

## ఆలియా

నాకు చాతకాదు. ఎందుకనగా అప్పటిదాకా ఆ కళ్లలో ఉన్న కాంతి లేదు. ఒక శిలలా నిలబడి పోయింది. కళ్ల రెప్పలు ఆడటం లేదు. ఊపిరి ఆడుతుందా లేదా అనే అనుమానంవేసింది. దాదాపు రెండు నిమిషాలు అలా గడిచింది. నాకు అన్నివైపులా గాడాంధకారం అలుముకుపోయి నట్లు ఉంది. భయం వెన్నంటింది. "ఆలియా" అని పిలిచాను. చలనంలేదు. ఇక ఉండబట్టలేక "ఆలియా" అంటూ గట్టిగా భుజాలు పట్టు కొని ఊపాను.

ఏదో షాక్ తిన్నదానిలా ఉలిక్కిపడింది. పిచ్చిదానిలా చూసింది నావైపు. మాటలేదు. అమాంతం నన్ను చుట్టుకుపోయింది. "అన్నయ్యా, అన్నయ్యా" అని నిద్దరలో కలవ రించినట్లు పలికింది. ఆ పూట ఇల్లు ఎలా చేరుకున్నామో నాకు సరిగా జ్ఞాపకం లేదు.

తర్వాత నాలుగైదు రోజులదాకా ఆలియా మా ఇంటికి రాలేదు. అతియా మామూలుగానే వచ్చేది. నాకు అతియాను అడగటానికి ధైర్యం చాలలేదు. ఇక ఊరుకోలేక ఆరోనాడు అడి గాను—ఆలియా రావడం లేదేమని. ఆలియాకు జ్వరంగా ఉందని చెప్పింది అతియా.

పది రోజులు గడిచిపొయ్యాయి. ఒకనాడు "అన్నయ్యా, ఆలియా నిన్ను పిలుస్తోంది" అంటూ వచ్చింది అతియా. వాళ్ళ మా ఇంటికి రావడమే కాని నే నంతవరకు వాళ్ల ఇంటికి వెళ్లలేదు. "మీ అమ్మావాళ్లు ఏమీ అనరా" అన్నాను. "అమ్మలేదు. ఆసియా కూడా తప్పక రమ్మని చెప్పింది." అయితే ఆసియాకు కూడా తెలుసు అన్నమాట.

వెళ్లడానికి ముందు ధైర్యం చాలలేదు. కాని వెళ్లకుండా ఎలా ఉండగలను ? పాపం జ్వరంతో బాధపడుతూంది ఆలియా. ఆ పది రోజుల్లో ఆలియాలో చాలా మార్పు వచ్చింది. నన్ను చూడగానే ఆసియా ఆ గదిలోనుంచి వెళ్లిపోయింది.

"ఎంతగా మారిపోయావు ఆలియా" అన్నాను నెమ్మదిగా.

ఆలియా పేలవంగా నవ్వింది. ఏ నవ్వు చూసి నేనంతగా ఆకర్షింపబడ్డానో ఆ నవ్వు ఇప్పుడు ఆలియాలో మాయమయింది. పది నిమిషాలదాకా ఎవరం మాట్లాలేదు. ఆలియా మటుకు నాచేతిమీద ఊరికే ఏమిటో వ్రాస్తూంది. "అన్నయ్య" అని ఆ వేళ్ల కదలిక నాకు చెప్పింది.

"కోపం వచ్చిందా అన్నయ్యా?" అంది.

"కోపం వచ్చిందా?" ఏం ప్రశ్న. ఆది ఎవర్ని వేసింది? నాకేమీ అర్థంకాలేదు. కోపమెందుకు రావాలి? నిజానికి నామీద ఆలియాకు ఎంత అసూయ అయినా కలగవచ్చు. కాని...

"పోనీలే అన్నయ్యా, రాధను నేను అప్పు డెప్పుడో చూశాను. మళ్లీ వెడితే అడిగానని చెవుతావుకదూ?"

నాకు కన్నీరు ఆగలేదు. ఆపుకోటానికి వృథా ప్రయత్నం చేశాను.

ఎందుకన్నయ్యా అంత బాధపడతావు? నేనే పొరపడ్డాను. అయినా మీరు హిందువులు; మేము మహమ్మదీయులము.నాదే పొరపాటు అన్నయ్యా" అంటూ నన్ను తన హృదయానికి హత్తుకుంది. ఆ మాటలు ఏదో మూతిలోనుంచి వచ్చినట్లు ఉన్నాయి. ఆ హృదయములో వేదన నాకు చెవుతూనే ఉంది. అయినా ఏమని ఊరడించను?

"మా ఆ రహా హై" అంది ఆసియా బయటనుంచి.

"ఇక వస్తాను ఆలియా" అన్నాను అక్కడ ఉండలేక.

"సరే, అన్నయ్యా. నన్ను మర్చిపోవుకదూ? ఖుదా హాఫీజ్" అంది ఆలియా నా చేతిని ముద్దిడుతూ.

"ఖుదా హాఫీజ." ఎప్పుడూ మేము అలా విడిపోలేదు. అయినా అవాడు...

సరిగా ఆనాటికి ఇరవయ్యొకటోరోజున ఆలియా టైఫాయిడుతో చనిపోయింది. కాని నాకు అలా అనిపించలేదు దానికి నేనే... ఏమో? నిజంగా జ్వరంవల్లనే... అదీ ఏమో? నా మనసును నేను సమాధాన పెట్టుకోవడం శుద్ధ అవివేకం. నేను చెయ్యగలిగింది ఎవరూ చూడకుండా ఆలియా సమాధిమీద రెండు పూలు ఉంచడమే. అంతే.

* * * *

"అంతే రాధా. నీకు చెవుదామనుకుంటూనే ఉండేవాణ్ణి ఎప్పుడూ. కాని ధైర్యం చాలలేదు. ఆలియా మన దగ్గరకు వచ్చిందని నా ఆశ. నన్ను క్షమించు రాధా" అన్నాను.

ప్రతిభ కన్నీరు తుడుచుకుంటూ "పోనీలే బావా. దానికి ఎవరేం చేస్తారు? ఆలియా అదుగో. నీవేం బాధపడకు" అంది పాపను చూపుతూ.

అపుడు రాధ "అవునండి మన పాప పేరు..."

"ఆలియా" అన్నాము ముగ్గరము ఏక కంఠంగా. ★